# పిల్లల కొరకు బైబిలు

## బప ఌమతులు

# బానిసగా ఉన్న యోసేపును దేవుడు ఆశీర్వదించుట



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

ద త్తత చేస ుకు న్న వారు: M. Maillot; Sarah S; Alastair P.

అనువాద ము చేసినవారు: Paul Prabhakar P.

స మర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు

యోసేపు తాను చేయని
నేరానికి చెరసాలలో
వేయబడ్డాడు. చెరసాలలో
కూడా యోసేపు,
దేవునికి విధేయత
చూపించాడు.



చెరసాల అధిపతి యోసేపు నమ్మకత్వమును చూసి ఆ చెరసాల పని అంతటిని యోసేపు చేతికప్పగించాడు. దేవుడు యోసేపుకు తోడుగా ఉన్నాడు గనుక ఆ చెరసాల అందరికి ఒక మంచి స్థలంగా మారింది.



రాజు యెడల తప్పుచేసినందుకు
రాజుగారి పానదాయకుడు
మరియు వంటవాడు
చెరసాలలో వేయబడ్డారు.



ఒకరోజున మీరెందుకు విచారముగా ఉన్నారని యోసేపు వారిద్దరిని అడిగాడు.



తమకు వచ్చిన కలల భావమును ఎవరూ చెప్పలేకపోతున్నారని వారు యోసేపుతో చెప్పారు.



యోసేపు వారితో మీకలలను నాతో చెప్పండి “దేవుడు మీకలల భావమును చెప్పగలడు” అని అన్నాడు. వారు తమ కలలను



యోసేపుకు వివరించారు.



యోసేపు, ఫరో రాజుగారి పానదాయకునితో ఫరో మూడు దినములలో నీకు మరలా ఉద్యోగమును యిస్తాడు. “నీకు క్షేమము కలిగినప్పుడు ఫరోతో నన్నుగూర్చి మాట్లాడి ఈచెరసాలనుండి నన్ను విడిపించుము” అని అన్నాడు.


యోసేపు రాజుగారి వంటవానితో
“మూడుదినములలో” నీవు చంపబడతావు
అని చెప్పాడు.
ఈ రెండు కలల
విషయంలో
యోసేపు
చెప్పినట్లే
జరిగింది.

కాని పానదాయకుడు యోసేపును మరచిపోయాడు. ఒక రోజున ఫరో కలను కని కలవరపడ్డాడు.



అతని కలకు ఎవరుకూడా అర్ధం చెప్పలేకపోయారు. అప్పుడు పానదాయకుడు చెరసాలలో ఉన్న యోసేపును జ్ఞాపకము



చేసుకొని రాజుగారికి యోసేపు గురించి చెప్పాడు.

రాజు వెంటనే యోసేపును పిలిపించాడు. యోసేపు, ఫరోతో “దేవుడు తాను చేయబోవునది మీకు కలద్వారా తెలియజేసెను”.



మొదటి ఏడు సంవత్సరములు సమృద్ధిగా పండును, తరువాత ఏడు సంవత్సరములు భయంకరమైన కరవు సంభవించును అని రాజుయొక్క కల భావమును చెప్పాడు.



రాబోవు ఏడు
సంవత్సరములు
ధాన్యమును
విస్తారముగా
నిల్వచేయుము
లేని యెడల
ప్రజలు కరవుతో
చనిపోతారు
అని యోసేపు
ఫరోకు సలహా
ఇచ్చాడు.



ఫరో యోసేపుతో
ఆ పని చేయుటకు
నీవు మాత్రమే
సమర్ధుడవు.
ఐగుప్తు
దేశమంతటిపై
నిన్ను అధిపతిగా
నియమిస్తున్నాను
అని అన్నాడు.



ఏడు సంవత్సరములు పంట విస్తారముగా పండింది. ఆ తరువాత భయంకరమైన ఏడు సంవత్సరముల కరవు కాలం ప్రారంభమయింది. ఐగుప్తులో తప్ప అన్నిచోట్లా కరవు ఎక్కువగా ఉంది.



యోసేపు తెలివిగా ధాన్యాన్ని ఐగుప్తు దేశమంతటా విస్తారంగా నిల్వ చేశాడు. కనానులో కరవు ఎక్కువగా ఉన్నందును యాకోబు కుటుంబమునకు ధాన్యము లేకపోయింది.



సమస్త దేశముల ప్రజలు ధాన్యము కొనుటకు ఐగుప్తుకు వచ్చారు. యాకోబు తన కుమారులతో “మనము బ్రదుకునట్లు మీరును వెళ్ళి ధాన్యమును కొనుడి, ...



... లేనియెడల మనము కరవు చేత చనిపోతాము” అని అన్నాడు. అప్పుడు వారు ధాన్యము కొనుటకు బయలుదేరారు.



యాకోబు కుమారులు ఐగుప్తు దేశమంతటికి అధిపతియైన యోసేపు ముందు సాష్టాంగపడ్డారు. వారు తమ తమ్ముడైన యోసేపును గుర్తు పట్టలేదు.



యోసేపు తన అన్నలను గుర్తుపట్టి
తన కలను జ్ఞాపకంచేసుకొన్నాడు.
తన సహోదరులకంటే దేవుడు
యోసేపును ఎక్కువగా
హెచ్చించాడు.



యోసేపు వారితో కఠినముగా మాట్లాడి షిమ్యోనును చెరసాలలో బంధించాడు. మీరు ఆహారమును తీసికొనివెళ్ళి మరలా ...



... తిరిగి వచ్చునప్పుడు మీతమ్ముడిని తీసుకొనిరండి. అప్పుడు మాత్రమే మీరు వేగుల వారు కారని నేను తెలుసుకొంటాను అని అన్నాడు.



అప్పుడువారు తమ తమ్ముడైన
యోసేపును బానిసగా అమ్మినందుకు
దేవుడు వారిని శిక్షిస్తున్నాడని
వారు గ్రహించారు.



“తమ తమ ధాన్యపు సంచులలో డబ్బులు ఉండడం” వారు గమనించి యాకోబు కుమారులు ఎంతో కలత చెందారు.



బెన్యామీను మీతో ఉంటేనే గాని మీరు మరలా నావద్దకు రాకూడదు అని ఐగుప్తు దేశపు అధిపతి (యోసేపు) తమతో చెప్పిన విషయాన్ని వారు తమ తండ్రియైన యాకోబుతో చెప్పారు.



కాని తన చిన్న కుమారుడైన బెన్యామీను వారితో
పంపుటకు యాకోబు అంగీకరించలేదు. వారు
తెచ్చిన ధాన్యము అయిపోయిన
తరువాత బెన్యామీనుతో కలిసి
ధాన్యము కొనుటకు
ఐగుప్తునకు వెళ్ళిరి.



యోసేపు తన తమ్ముడైన బెన్యామీనును
చూచినప్పుడు గొప్పవిందు చేయించాడు.
ఆ విందుకు తన సహోదరులను కూడా
ఆహ్వానించాడు.



యోసేపు తన సహోదరులతో “మీ తండ్రి యింకను బ్రతికియున్నాడా?” అని అడిగాడు. బహుశా యోసేపు తన కుటుంబమంతటిని ఒక చోట కూర్చాలనుకొని ఉండవచ్చు.



తాము చేసిన తప్పుల విషయమై తన సహోదరులు పశ్చాత్తాప పడాలని యోసేపు తన మనస్సులో అనుకొనిఉంటాడు. విందు ముగించిన తరువాత “మీరు నాదగ్గర దొంగతనం చేశారు. అందుకు శిక్షగా మీ చిన్నతమ్ముడు బెన్యామీనును బానిసగా బంధిస్తాను.”



బెన్యామీనుకు బదులుగా నన్ను శిక్షించండి అని యూదా కన్నీటితో వేడుకున్నాడు. తనను బానిసగా అమ్మాలని తన సహోదరులకు సూచించిన యూదాలోని నిజమైన పశ్చాత్తాపాన్ని యోసేపు చూశాడు.





ఇక యోసేపు తనను తాను ఏమాత్రం నియంత్రించుకోలేక అక్కడ ఉన్న ఐగుప్తీయులందరిని వెళ్ళమని ఆదేశించాడు.

యోసేపు పెద్దగా ఏడ్చి ఐగుప్తులోనికి బానిసగా అమ్మివేసిన మీ సహోదరుడైన యోసేపు నేనే అని వారితో అన్నాడు.



దీనికి వారు కలవరంతో  భయపడి
ఏమియు చెప్పలేకపోయారు.




యోసేపు తన సహోదరులతో
“కరవుకాలములో
మిమ్ముని
అద్భుతముగా
కాపాడుటకు దేవుడే
నన్ను ఐగుప్తునకు ...



... ప్రభువుగా నియమించాడు, మీరు
వెళ్ళి నాతండ్రిని
తీసికొనిరండి;
నేను మిమ్ములను
పోషిస్తాను” అని
అన్నాడు.



యాకోబు యోసేపులు ఐగుప్తులో తిరిగి కలుసుకున్నారు.

వారి కుటుంబమంతయు సంతోషముతో ఐగుప్తులో నివసించిరి.

# బానిసగా ఉన్న యోసేపును దేవుడు ఆశీర్వదించుట

ఈ కథను మనము బైబిలులో

ఆదికాండము 39-45 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలోకమునకు, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ంల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ం మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

ెహాను 3:16